# విశాఖ పోర్టు ట్రస్టు సరికొత్త రికార్డు

## అత్యధిక సరుకు రవాణాలో రికార్డు




**విశాఖపట్నం, జూలై 1, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం పోర్టు అధారిటీ జూన్ 2023కు.. ఒక నెలలో అత్యధిక కంటైనర్లను రవాణా చేసిన ఘనతను సాధించింది. జూన్ 2023లో 63,256 టియాయూల కంటైనర్లను హ్యాండ్లిల్ చేసి ఒక నెలలో అత్యధిక సరుకు రవాణా రికార్డును నెలకొల్పింది. గతంలో మే 2023న చేసిన 61468 (మిగతా 2వ పేజీలో)

## విశాఖ పోర్టు ట్రస్టు సరికొత్త రికార్డు

టియాయూల కంటైనర్ల రవాణానే ఇప్పటి వరకూ ఒక నెలలో చేసిన అత్యధిక కంటైనర్ల రవాణాగా ఉండేది. ఈ సరుకును మొత్తం 49 షిప్పుల ద్వారా పోర్టు హ్యాండిల్ చేసింది. గత రికార్డులో సైతం పోర్టు 49 కంటైనర్ల ద్వారానే సరుగు రవాణాను చేసింది. విశాఖపట్నం పోర్టు అధారిటీ పరిధిలో 2003లో కంటైనరల్ టెర్మినల్ ను మొదలు పెట్టినప్పటి నుంచి ప్రతి ఏటా అత్యధిక సమార్థ్యాన్ని కనబరుస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది.భారత తూర్పు తీరంలో ఉన్న విశాఖపోర్టు సహజసిద్ధంగా ఏర్పడటంతో పాటు అత్యంత లోతైనది కావడంతో భారీ కంటైనర్లను హ్యాండిల్ చేసే అవకాశం కలిగింది.విశాఖపట్నం పరిసర ప్రాంతాల నుంచి వివిధ రకాల సరుకు రవ్వాణా చేయడం ద్వారా సరుగు హ్యాండ్లింగ్ లో ప్రగతిని సాధిస్తోంది. బియ్యం, మొక్క జొన్న , ఫెర్రో, ఘనీభవించిన సముద్ర ఉత్పత్తులు, మెటల్స్ రసాయనాలు, మందుల ఎగుమతులు దిగుమతులతో ఈ వృద్ధిని సాధించింది.భారత దేశంలో 26.36 శాతం సముద్ర ఉత్పత్తులను ఎగుమతులు చేస్తూ దేశంలోనే విశాఖ పట్నం పోర్టు అధారిటీ అన్ని మేజర్ పోర్టుల కంటే ఎంతో ముందు ఉంది. సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేసే ఎగుమతి దారులు రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. దీంతో పాటు పొరుగునే ఉన్న ఒడిషా సైతం ఇక్కడ మెయిన్ లైన్ సర్వీసులు ఉండటం వల్ల తమ సముద్ర ఉత్పత్తులను సైతం విశాఖ పోర్టు నుంచే చేయడానికి అశక్తి కనబరుస్తోందివిశాఖ పోర్టు ఎగుమతుల పెరుగుదలలో ఉత్తర మధ్య ఆంధ్ర ప్రదేశ్, దక్షిణ మధ్య ఒడిషా, చత్తీస్ ఘడ్ ప్రాంతాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ ప్రాంతాలకు రోడ్డు రైలు సౌకర్యాలు పెరగడంతో సరుకు రవాణాలో పెరుగుదల నమోదు అవుతోంది. పశ్చిమ మహారాష్ట్ర, తెలంగాణా, ఉత్తర, పశ్చిమ ఒడిషా, దక్షిణ ఆంధ్రా ప్రాంతాల నుంచి విశాఖ పట్నం పోర్టు ద్వారా సరుకు రవాణాను పెంపొందించేందుకు రోడ్డు సదుపాయాన్ని పోర్టు విస్తరిస్తోందివిశాఖపట్నం పోర్టు 2022-2023 ఆర్థిక సంవత్సరంలో 73.73 మెట్రిక్ టన్నుల సరుకు రవాణా చేసి దేశంలోని అన్ని మేజర్ పోర్టులలో 4వ స్థానంలో భారత తూర్పు తీరంలోని పోర్టులలో రెండో స్థానంలోనూ నిలిచింది. 2025 ఆర్థిక సంవత్సరం నాటికి 100 మెట్రిక్ టన్నుల సరుకును రవణా చేసేందుకు పోర్టు తన సమార్థ్యాన్ని పెంచుకోవడంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధిలో శరవేగంగా దూసుకుపోతోంది. ఇందులో కంటైనర్ల రవాణా కూడా ఉంది.ఈ దిశగా ముందుకు వెళ్లేందు పోర్టు పలు పనులను చేపడుతోంది, పోర్టు సామర్థ్యాన్ని పెంచడం , రోడ్డు కనెక్టివిటీ పెంచడం, రైలు కనెక్టివిటి పెంచడం అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయడం ద్వారా కార్గో ను పెంచే దిశగా పోర్టు ప్రణాలికలు వేసి అచరణలో దూసుకుపోతోంది.

# విశాఖ పోర్టు..
# సరికొత్త రికార్డు

- ఒక్క నెలలోనే 63256 టిఇయుల కంటైనర్ హ్యాండ్లింగ్

**ప్రజాశక్తి – గ్రేటర్ విశాఖ బ్యూరో**

విశాఖపట్నం పోర్టు అథారిటీ జూన్ 2023కుగాను ఒక నెలలో అత్యధిక కంటైనర్లను రవాణా చేసి గొప్ప రికార్డు సాధించింది. ఒక్క జూన్‌లోనే 63,256 టిఇయుల కంటైనర్లను హ్యాండిల్ చేసి అత్యధిక సరుకు రవాణా రికార్డును నెలకొల్పింది. గతంలో మే 2023న చేసిన 61,468 టిఇయుల కంటైనర్ల రవాణానే ఇప్పటి వరకూ ఒక నెలలో చేసిన అత్యధిక కంటైనర్ల రవాణా రికార్డుగా ఉండేది. తాజా రికార్డులో సరుకును మొత్తం 49 షిప్పుల ద్వారా పోర్టు హ్యాండిల్ చేసింది. విశాఖపట్నం పోర్టు అథారిటీ పరిధిలో 2003లో కంటైనరల్ టెర్మినల్‌ను మొదలు పెట్టినప్పటి నుంచి ప్రతి ఏటా అత్యధిక సామర్థ్యాన్ని కనబరుస్తూ అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయి. భారత తూర్పు తీరంలో ఉన్న విశాఖ పోర్టు సహజ సిద్ధంగా ఏర్పడటంతోపాటు అత్యంత లోతైనది కావడంతో భారీ కంటైనర్లను హ్యాండిల్ చేసే అవకాశం కలిగిందని, అందువల్లే ఈ ప్రగతి సాధ్యపడిందని పోర్టు అధికారులు తెలిపారు.

---

# విశాఖపట్నం పోర్టు ట్రస్టు సరికొత్త రికార్డు

## ఒక నెలలో అత్యధిక కంటైనర్ల రవాణా

**విశాఖపట్నం, ప్రభన్యూస్** : విశాఖపట్నం పోర్టు అథారిటీ ఒక నెలలో అత్యధిక కంటైనర్లను రవాణా చేసిన ఘనతను సాధించింది. జూన్ నెలలో 63256 టియూయూల కంటైనర్లను హ్యాండ్లిల్ చేసి అత్యధిక సరుకు రవాణా రికార్డును నెలకొల్పింది. గతంలో మే 2023న చేసిన 61468 టియూయూల కంటైనర్ల రవాణానే ఇప్పటి వరకూ ఒక నెలలో చేసిన అత్యధిక కంటైనర్ల రవాణాగా ఉండేది. ఈ సరుకును మొత్తం 49 షిప్పుల ద్వారా పోర్టు హ్యాండిల్ చేసింది. గత రికార్డులోసైతం పోర్టు 49 కంటైనర్ల ద్వారానే సరుగు రవాణాను చేసింది. విశాఖపట్నం పోర్టు అథారిటీ పరిధిలో 2003లో కంటైనరల్ టెర్మినల్ ను మొదలు పెట్టినప్పటి నుంచి ప్రతి ఏటా అత్యధిక సమార్థ్యాన్ని కనబరుస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని పోర్టు ఛైర్మన్ ఎం.అంగముత్తు తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. భారత తూర్పు తీరంలో ఉన్న విశాఖపోర్టు సహజసిద్ధంగా ఏర్పడటంతో పాటు అత్యంత లోతైనది కావడంతో భారీ కంటైనర్లను హ్యాండిల్ చేసే అవకాశం కలిగిం ది.విశాఖపట్నం పరిసర ప్రాంతాల నుంచి వివిధ రకాల సరుకు రవాణా చేయడం ద్వారా సరుగు హ్యాండ్లింగ్‌లో ప్రగతిని సాధిస్తోంది. బియ్యం, మొక్క



జొన్న , ఫెర్రో, ఘనీభవించిన సముద్ర ఉత్పత్తులు, మెటల్స్ రసాయనాలు, మందుల ఎగుమతులు దిగుమతులతో ఈ వృద్ధిని సాధించిందన్నారు.

### విశాఖపోర్టు ముందంజ

భారత దేశంలో 26.36 శాతం సముద్ర ఉత్పత్తుల ను ఎగుమతులు చేస్తూ దేశంలోనే విశాఖ పట్నం పోర్టు అథారిటీ అన్ని మేజర్ పోర్టుల కంటే ఎంతో ముందు ఉందని, సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేసే ఎగుమతి దారులు రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. దీంతో పాటు పొరుగునే ఉన్న ఒడిషా సైతం ఇక్కడ మెయిన్ లైన్ సర్వీసులు ఉండటం వల్ల తమ సముద్ర ఉత్పత్తులను సైతం విశాఖ పోర్టు నుంచే చేయడానికి అశక్తి కనబరుస్తోంద న్నారు. విశాఖ పోర్టు ఎగుమతుల పెరుగుదలలో ఉత్తర మధ్య ఆంధ్ర ప్రదేశ్, దక్షిణ మధ్య ఒడిష్షా, చత్తీస్ ఘడ్ ప్రాంతాలు కీలక పాత్ర పోషిస్తున్నా యిని, ఈ ప్రాంతాలకు రోడ్డు రైలు సౌకర్యా లు పెరగ డంతో సరుకు రవాణాలో పెరుగు దల నమోదు అవుతోందన్నారు. పశ్చిమ మహా రాష్ట్ర, తెలంగాణా, ఉత్తర, పశ్చిమ ఒడిశా, దక్షిణ ఆంధ్రా ప్రాంతాల నుంచి విశాఖ పోర్టు ద్వారా సరుకు రవాణాను పెంపొందించేందుకు రోడ్డు సదుపాయా న్ని పోర్టు విస్తరిస్తోందన్నారు. విశాఖప ట్నం పోర్టు 2022-2023 ఆర్థిక సంవత్స రంలో 73.73 మెట్రిక్ టన్నుల సరుకు రవాణా చేసి దేశంలోని అన్ని మేజర్ పోర్టులలో 4వ స్థానంలో భారత తూర్పు తీరంలోని పోర్టులలో రెండో స్థానంలోనూ నిలిచిందని, 2025 ఆర్థిక సంవత్సరం నాటికి 100 మెట్రిక్ టన్నుల సరుకును రవణా చేసేందుకు పోర్టు తన సమార్థ్యాన్ని పెంచుకోవడంతో పాటు మౌలిక వ సతుల అభివృ ద్ధిలో శరవేగంగా దూసుకుపోతోంది. ఇందు లో కంటైనర్ల రవాణా కూడా ఉందన్నారు. ఈ దిశగా ముం దుకు వెళ్లేందు పోర్టు పలు పనులను చేపడుతోంది, పోర్టు సామర్థ్యాన్ని పెంచడం , రోడ్డు కనెక్టివిటీ పెంచడం, రైలు కనెక్టివిటి పెంచడం అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయడం ద్వారా కార్గో ను పెంచే దిశగా పోర్టు ప్రణాలికలు వేసి అచరణలో దూసుకుపోతోందన్నారు.